

సూర్యస్తుతి

సప్తాశ్వ రథమారూఢం ప్రచండం కశ్యపాత్మజం
శ్వేత పద్మ ధరం దేవం తం సూర్యమ్ ప్రణమామ్యహమ్

ఆ. అర్క భాను అరుణ ఆదిత్య భాస్కర
పద్మ బాంధవుండ పద్మసఖుడ
మిహిర సప్తాశ్వ మార్తాండ నామాఖ్య
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. తూర్పు దిక్కు కన్య తోరంపు బిడ్డవై
తపసి జనుల కెల్ల తత్వ మెరపి
జగతి బ్రోచు కోర్కె జరియించు వాడవో
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. అరుణ రాగ ప్రభల ఆవిర్భవించియు
అంధ కార మొలుచు అధిపవీవు
జగతి తేజ మొప్పు జాజ్వల్య రూపమౌ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. దినము వెల్గు నీదు తేజంబు వలనను
కమల వికసనంబు కాంచు గాదె
జగము నిల్చు నీదు జపము చేయంగను
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. జగము లన్ని జుట్టి జాడ్యంబు పోగొట్టి
ప్రాణి కెల్ల సుఖము పాయజేసి
విమల కీర్తి వినుత విఖ్యాత శీలివౌ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. కెంపు కలువ బొగడ కుంకుమ రంగవుచు
తీగ బ్రాకినట్లు పైకి బ్రాకి
వామదేవు బోలి విశ్వంబు నిండి ఓ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. తేజ మొప్పి యిలను బీజమై యుండగా
కామి తార్థ దాయి కల్పతరువ
సృష్టి జీవి కెల్ల సౌఖ్య ప్రదాయివౌ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. అంగుళంబు గదులు అంబుధులింకును
నీరు ఆవిరగును నీదు మహిమ
గాలి కదలు చుండు గాథమౌ వేడిచే
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. అనల దేవు తోడు అండయై యుండెనా
సర్వ సృష్టి నెల్ల సమయ జేయు
శక్తి వంతు వయ్యు శాంత చిత్తుండవు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. నీదు తేజ మొప్పి నిఖిలంబు కాపాడ
ఉషయు యేగె తురగ రూపు మోసి
ఆమె రూపు గూడి అశ్వినీ కొమరుల
దేవ వైద్యులనగ తెలియ బడగ
బడసి నావు నీవు బ్రహ్మవైయెంతయు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. కామితార్థ ప్రదుల కళ్యాణ ప్రదమౌగ
ఆత్మ దృష్టి తోడ అరసి వేగ
ఆత్మ బలము నిచ్చి అండగా నుండుమా
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. చిత్త శుద్ధి తోడ చేసితి గొనుమోయి
ఇరువదేడు ఆటవెలదులివిగో
చిన్న జోగిరాజ్ను చే కొని బ్రోవంగ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

Kukatpally, Hyderabad-72
8688553902

రచయిత : మహాకవి మండపాక

ఆ. చలము బలము నిచ్చి చల్లగా కాచెదు
తిమిర రోగ బాధ తీర్చిదిద్దు
ఘనతరంబు నీదు ఘనత నేనెంచలే
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. సృష్టి ముందు నీవు సృష్టింప బడితివి
వేల వేల యేండ్లు వెలుగు రూప
పాడి దప్పు నట్టి ప్రత్యక్ష దైవంబ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. నిముస మైన గాని నిలుకడ లేకయే
ఏక చక్ర రథము యెక్కి తిరుగు
ఊర్లు లేని వాడు ఊత సారధి నీకు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. ఛాయ పద్మ ఉషయు చక్కని భార్యలు
వీడ కెపుడు ఛాయ వెంటనుండు
పద్మ బాంధవుండ పద్మ సఖుడ
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. వీర భద్రు చరణ విశదంపు తాపు చే
పండ్లు యూడు టౌట పండ్లు పాలె
నీకు భోజ్యమెపుడు నిక్కంబు తాగునయా
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. సప్త తురగ తేరు సంతరించిన దేవ
తొడలు లేని వాడు తోలుచుండు
ఏక చక్ర రథము యేమి చెప్పగ వచ్చు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. ప్రాణి కోటి కెల్ల ప్రత్యక్ష దైవంబ
సృష్టి కెల్ల ఆది సృష్టి వీవు
గ్రహము లందు నీవు ఘనమైన వాడవు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. ఎండ వేడి కాంతి యెల్లెడ ప్రసరించి
అండ పిండ మందు నుండు జీవ
తతిని కాచి పెంచు తత్వంబు నీదయా
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. కోటి ప్రభల వెల్గు కోణార్క దేవుండ
ఆంధ్ర దేశమందు అరసవిల్లి
నీదు పేరు మోసి నిత్య తీర్థము లాయె
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. నీదు గమన కాదె నెలలును ఋతువులు
అయన కాల గణన మంద గలము
నీవు లేని నాడు నిఖిలంబు శూన్యము
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. పదియు రెండు నెలలు పట్టును నిను జుట్టి
సరిగ తిరిగ రాగ సరిగ భూమి
ఆరు ఋతువు లమరు అలరుచు నెంతేని
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. బీజ మంకు రింప బోలదు నిను వీడి
తేజ మంద లేరు తపసి జనులు
అగును నిశ్చలమ్ము అంతయు చీకటి
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. నిన్ను జూడ కెవరు నీరైన ముట్టరు
కన్నులున్న గానె కాంచ గలరు
కన్ను లిచ్చి గాచు కారుణ్య దైవమ్ము
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. ప్రొద్దు నియమ ముంట విజ్ఞుల నియమమ్ము
ప్రొద్దు గనని రోజు దుర్దినమ్ము
అల్ప జనులు నీదు ఆధిఖ్య మెరుగరు
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. నిన్ను కొలిచినంత నిక్కము కుష్టంబు
యెంత యున్న గాని వింత గాను
మాయ మగును నీదు మహనీయ గరిమచే
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ

ఆ. కర్మ చేత విధిని కర్మ హీనుడొకడు
కుష్టు చేత కుంది కుమిలి కుమిలి
నిన్ను కొలిచినంత నిర్మలాంగుండయ్యె
శుద్ధ సత్వ తేజ సూర్య దేవ